## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**తొలి అక్షరం/రామన్నపేట ఫిబ్రవరి 25:** రామన్నపేట మండలం దుబ్బాక గ్రామానికి చెందిన పోనుగోటి లింగారావు కుమార్తె వివాహము పట్టణ కేంద్రంలోని గరిక వేదశ్రీ గార్డెన్ లో జరగగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం మాజీ ఎంపీపీ నీల దయాకర్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బందెల రాములు మాజీ ఎంపీటీసీలు దోమల సతీష్ ఎండి అమీర్ గ్రామ శాఖ అధ్యక్షుడు గుండాల రాంబాబు ఉప సర్పంచ్ చొప్పరి నరసింహ వార్డు మెంబర్లు బైరోజు పురుషోత్తం నల్ల సైదులు కన్నెబోయిన వెంకటేశం నాయకులు గట్టు భిక్షం బై రోజు ధనుంజయ వల్ల మల్ల ఆనందు తదితరులు పాల్గొనడం జరిగింది

## హ్యాట్సాఫ్ ఎమ్మెల్యే శంకర్!

**- పెద్దలకు కొత్త కాలేజ్.. జీవన్ రెడ్డి ప్రశంసలు**

**హ్యాట్సాఫ్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**





**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి 25:** పెద విద్యార్థుల చదువుల కొరకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నూతనంగా దాతల సహకారం తో నిర్మిస్తున్న కాలేజ్ భవనానికి ఈ రోజు ఎంఎస్ ఎన్ ఫార్మ అధినేత జీవన్ రెడ్డి సందర్శించి భవన నిర్మాణం జరుగుతున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేస్తున్న ఈ పని చరిత్ర లో నిలిచిపోయే విధంగా ఉందని విద్యపై అతను చూపిస్తున్న తపన ఎందరికో స్ఫూర్తి దాయకం అని ప్రశంశించారు. వచ్చే అకడమిక్ లో దీని నిర్మాణం పూర్తి అయిపోయి ప్రారంభం కానుందని తెలిపారు. ఇందులో కాంగ్రెస్ సీనియర్ నాయకులు చెంది తిరుపతి రెడ్డి, ఉప్పరిగడ్డ సర్పంచ్ చందు నాయక్, ముబారక్ అలీ ఖాన్, బెంది రాజు తదితరులు పాల్గొన్నారు.

## గుడిసెల తొలగింపు పై వివాదం

**- ఖమ్మం నగరంలో బాధితుల ఆవేదన**





**తొలి అక్షరం/ఖమ్మం ఫిబ్రవరి 25:** పువ్వాడ ఉదయ్ నగర్లో తాజా మాజీల చీకటి పొత్తులో నలిగిపోతున్న నిరుపేదల బ్రతుకులు.ఒక్కో ప్లాటుని ఐదుగురు పేరు మీద అగ్రిమెంట్లు,అయిదు ఎగ్రిమెంట్ల మీద తాజా,మాజీల జాయింట్ సంతకాలుఆవు చేనులో మేస్తుంటే దూడ గట్టు మేస్తుందా అనే చందంగా అయ్య రెండు వందల ప్లాటు అమ్మితే కొడుకు వంద ప్లాట్లు అమ్ముకున్న వైనం నిత్యం కర్రలు,ఇనుప రాడ్లతో ప్రవేటు సైన్యం పహరా నడుమ ఇప్పటికీ ఏదెచ్చగా సాగుతున్న అక్రమ దందాసీనన్నా, సీనన్నా అని ఆయన కోసం తిరిగి 10 సీట్లు గెలిపిస్తే.. మమ్మల్ని బ్రతక్కుండా చేశాడుకనీసం నోటీసులు ఇవ్వకుండా, సామాన్లు తీసే టైం ఇవ్వకుండా కూలగొడుతుంటే, ఏంది సార్ ఇదని అడిగితే జీపులు ఎక్కిస్తున్నారు రేవంత్ రెడ్డి హైదరాబాద్లో హైడ్రా పేరు మీద చేస్తుంటే ఇక్కడ ఖమ్మం మంత్రులు ఇలా చేస్తున్నారు వీళు ఇంకోసారి గెలిస్తే వెనకట ఉన్న రజాకార్లకంటే ఇంకా దారుణంగా అవుతారుఖమ్మం కలెక్టరేట్ పరిధిలోని వెలుగుమట్ల గ్రామంలో ఇండ్లు కూల్చివేతలో బాధితుల ఆవేదన

## ఎస్ఆర్ఎస్పి కెనాల్ అక్రమ మట్టి తవ్వకంపై కలెక్టర్,సి.పి లకు ఫిర్యాదు

**• వెంటనే స్పందించిన కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపిన గిరిజన లంబాడ సర్పంచ్ బానోతు రాఘవేంద్ర**



**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** సూర్య తండా గ్రామపంచాయతీ సర్పంచ్ బానోతు రాఘవేంద్ర వరంగల్ జిల్లా కలెక్టర్,సి.పి లను కలిసి, శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ కెనాల్ నుండి జరిగిన అక్రమ మట్టి (మొరం) తవ్వకం,గీసుకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ (సి ఐ) ,సిబ్బంది అధికార దుర్వినియోగంపై సమగ్ర ఫిర్యాదు పత్రాన్ని సమర్పించారు. జిల్లా కలెక్టర్ స్పందించి వెంటనే ఈస్ట్ జోన్ డి సి పి కి గీసుకొండ సీఐ వ్యవహార శైలిపై దర్యాప్తు చేయమని ఆదేశం చేశారు.తక్షణమే స్పందించినందుకు కలెక్టర్ కు గిరిజన లంబాడ సర్పంచ్ బానోతు రాఘవేంద్ర కృతజ్ఞతలు తెలిపారు.సర్పంచ్ తెలిపిన వివరాల ప్రకారం,24-02-2026 తేదీన ఎస్ఆర్ఎస్పి కెనాల్ పరిధిలో 10కు పైగా ట్రాక్టర్లు,ఒక జే సి బి సహాయంతో అక్రమంగా మట్టి తవ్వి తరలించడం జరిగింది.అయితే, అక్కడ ఉన్న అన్ని వాహనాలపై చర్యలు తీసుకోకుండా కేవలం మూడు ట్రాక్టర్లపైనే కేసులు నమోదు చేయడం జరిగినట్టు తెలిపారు. ఇది స్పష్టమైన సెలెక్టివ్ ఎన్ఫోర్స్మెంట్‌గా కనిపిస్తున్నదని పేర్కొన్నారు.సర్పంచ్ ప్రజాప్రతినిధిగా ప్రశ్నించిన సందర్భంలో తనపై అవమానకర పదజాలంతో బెదిరింపులు జరిగాయని,అలాగే గిరిజన లంబాడా సామాజిక కార్యకర్తను ఫోన్ ద్వారా బెదిరించి అనంతరం ప్రజల సమక్షంలో పోలీస్ వాహనంలో తీసుకెళ్లినట్లు ఆరోపించారు. ఈ ఘటన గిరిజన ప్రజాప్రతినిధుల గౌరవానికి భంగం కలిగించిందని తెలిపారు.ఫిర్యాదులో భాగంగా 24-02-2026 ఉదయం 10:00 గంటల నుండి రాత్రి 9:00 గంటల వరకు సంబంధిత సి ఐ,కానిస్టేబుల్ చేసిన అన్ని ఫోన్ కాల్స్‌కు సంబంధించిన కాల్ డీటెయిల్ రికార్డ్స్ (సి డి ఆర్) సీజ్ చేసి పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు.వాయిస్ కాల్స్ తో పాటు సాధారణ కాల్స్ రెండింటినీ విశ్లేషించి వాస్తవాలు బయటపెట్టాలని కోరారు.అదేవిధంగా పోలీస్ జీప్ జి పి ఎస్ వివరాలు, పోలీస్ స్టేషన్ సి సి టి వి ఫుటేజ్,సంఘటనకు సంబంధించిన ఫోటోలు,వీడియోలు సోషల్ మీడియా ఆధారాలను సీజ్ చేసి సమగ్ర విచారణ చేయాలని డిమాండ్ చేశారు.ఇకపై ప్రభుత్వ ఆస్తి రక్షణ దృష్ట్యా, శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ (ఎస్ఆర్ఎస్పి) కెనాల్ నుండి అక్రమంగా మట్టి తవ్వి తరలించిన కాంట్రాక్టర్ లేదా సంబంధిత వ్యక్తులపై పూర్తి స్థాయి పెనాల్టీ విధించి, ప్రభుత్వానికి చెందాల్సిన పన్నులు, సెఎన్యరేజ్ మరియు నష్టపరిహారం మొత్తాన్ని కఠినంగా వసూలు చేయాలని స్పష్టంగా కోరారు.ఈ కార్యక్రమంలో సూర్య తండ గ్రామ వాస్తవ్యులు లావుడియా రాజన్న,భూక్యా రాము,ఇతర గ్రామ పెద్దలు,యువకులు పాల్గొని తమ మద్దతు తెలిపారు.ఈ అంశం వ్యక్తిగత సమస్య కాదని,ఇది ప్రభుత్వ ఆస్తి రక్షణ,గిరిజన ప్రజాప్రతినిధుల గౌరవం చట్ట పరిపాలనకు సంబంధించిన గంభీరమైన విషయం అని సర్పంచ్ పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ స్పందించి వెంటనే ఈస్ట్ జోన్ డి సి పి కి గీసుకొండ సీఐ వ్యవహార శైలిపై దర్యాప్తు చేయమని ఆదేశం చేశారు.తక్షణమే స్పందించినందుకు కలెక్టర్ కు గిరిజన లంబాడ సర్పంచ్ బానోతు రాఘవేంద్ర కృతజ్ఞతలు తెలిపారు.

## బాసరాజు యాదగిరి స్కూల్ అసిస్టెంట్ ( బయాలజీ ) ధనలక్ష్మి దంపతులకు సన్మాన కార్యక్రమం



**తొలి అక్షరం/రామన్నపేట ఫిబ్రవరి 25:** రామన్నపేట మండలం జనంపల్లి హై స్కూల్ కు చెందిన ఉపాధ్యాయుడు బాసరాజు యాదగిరి స్కూల్ అసిస్టెంట్ బయాలజీ మునిపంపుల హై స్కూల్ లో జరిగిన బయాలజీ కాంప్లెక్స్ టీచర్స్ మీటింగ్ కార్యక్రమంలో ముందస్తుగా 30 సంవత్సరాలుగా ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్ది రామన్నపేట మండలంలో ఒక ప్రభుత్వ ఉపాధ్యాయునిగా ఒక సామాజిక కార్యకర్తగా ఒక కవిగా మంచి పేరున్న మనిషిగా ఆయన యొక్క సేవలను విద్యార్థులు ఈ నెల 28 తో ముగుస్తున్నందున ఆయన మంచితనానికి గుర్తింపుగా ముందస్తుగా రిటైర్మెంట్ సన్మాన కార్యక్రమాన్ని జిహెచ్ఎం దొడ్డి స్వామి కాంప్లెక్స్ టీచర్స్ బాసరాజు యాదగిరి ధనలక్ష్మి దంపతులను సాల్వాతో సన్మానించి వారి యొక్క సేవలను విద్యార్థులకు ఆయా గ్రామాల ప్రజలకు అందించిన విధానాన్ని గుర్తుకు చేసినారు ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ టీచర్స్ సబ్బు నరేందర్ రెడ్డి నీలం శేఖర్ బొక్క వెంకట్ రెడ్డి స్వర్ణలత పారిజాత డాక్టర్ సీతారామరాజు మంజుల కృపాకర్ రెడ్డి వీరస్వామి తదితరులు పాల్గొన్నారు

## ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి ఆదరణగా నిలుస్తుంది శాసనసభ్యులు వైద్యులు భూక్యా మురళీ నాయక్





**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఫిబ్రవరి 25:** కళ్యాణ లక్ష్మి పథకం ఆడపడుచులకు ఆదరణగా నిలుస్తుందని శాసనసభ్యులు వైద్యులు భూక్యా మురళి నాయక్ తెలిపారు. బుధవారం నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణం, మహబూబాబాద్ మండలం సంబంధించిన వివిధ గ్రామానికి చెందిన 91మంది లబ్ధిదారులకు రూ.91 10556 .లక్షల విలువైన కళ్యాణ లక్ష్మి చెక్కులను శాసనసభ్యులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ పేద కుటుంబాల్లో ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఈ పథకం ఎంతో ఆసరాగా నిలుస్తోందని, ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో పురపాలక సంఘ చైర్మన్ గుగులోత్ జ్యోతి రమేష్ నాయక్, వార్డ్ కౌన్సిలర్లు, సర్పంచ్లు, ఉప సర్పంచ్లు,జిల్లా పార్టీ నాయకులు, పట్టణ నాయకులు,ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దవంగర పోలీస్ ఆధ్వర్యంలో 100 హెల్మెట్ల పంపిణీ

**• ముఖ్య అతిధిగా పాల్గొన్న డిఎస్పి కృష్ణ కిషోర్, సిఐ రమేష్**





**పెద్దవంగర ఫిబ్రవరి25 తొలి అక్షరం:** మండలం లోని అంబేద్కర్ సెంటర్లోని అరివ్ అలీవ్ ప్రోగామ్ కార్యక్రమం లొ భాగముగా అన్ని గ్రామాల ప్రజలకు హెల్మెట్ల వాడకం గురించి, సీట్ బెల్ట్ వాడకం గురించి ట్రాఫిక్ రూల్స్ గురించి పెద్ద వంగర ఎస్ ఐ శ్రీ చిలువేరి ప్రమోద్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గౌరవ డిఎస్పి తొర్రూర్ శ్రీ కృష్ణ కిషోర్.సీఐ గణేష్. ఈ కార్యక్రమంలో పాల్గొని మండల ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా డిఎస్పి తొర్రూర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు కావడానికి గల కారణం అతివేగంగా నడపడం నిర్లక్ష్యంగా నిడపడం,మద్యం మత్తులో వాహనం నడపడం అని తెలిపి, టూవీలర్ వాహనాన్ని నడిపే ప్రతి ఒక్కరు కూడా హెల్మెట్ వాడాలని ఈ సందర్భంగా తెలుపుతూ, ఇంట్లో నుంచి బయటికి వెళ్లిన ప్రతి ఒక్కరూ మళ్లీ సురక్షితంగా ఇంటికి చేరడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి హెల్మెట్లు దాతలుగా మండల వివిధ గ్రామాల సర్పంచులను సన్మానించారు

## పెన్షన్ రూ.6000కు పెంచాలి.

**• బడ్జెట్‌లో ప్రత్యేక కేటాయింపులు కోరుతూ డిమాండ్**

**• ఎన్‌పీఆర్‌డీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా**





**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి 25:** రంగారెడ్డి జిల్లా కేంద్రంలో బుధవారం వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పిఆర్‌డీ) ఆధ్వర్యంలో వికలాంగుల సమస్యలపై భారీ ధర్నా నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు ఆశనగారి భుజంగారెడ్డి నేతృత్వంలో కలెక్టర్ కార్యాలయం ముందు జరిగిన ఈ నిరసన కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు కే. వెంకట్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 26 నెలలు పూర్తవుతున్నప్పటికీ వికలాంగుల పెన్షన్‌ను రూ.6000కు పెంచే హామీ ఇంకా అమలు కాలేదని విమర్శించారు. 2026-2027 ఆర్థిక సంవత్సర బడ్జెట్‌లో వికలాంగుల పెన్షన్ పెంపు కోసం తగిన నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. 2023 సంవత్సరం నుంచి సుమారు 24.85 లక్షల మంది కొత్త పెన్షన్‌ల కోసం ఎదురు చూస్తున్నప్పటికీ ప్రభుత్వం మంజూరు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే 2005 చట్టాన్ని రద్దు చేసి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన VBGRAMG 2025 చట్టం వల్ల పని చేస్తున్న వికలాంగుల ఉపాధిపై తీవ్ర ప్రభావం పడే అవకాశముందని పేర్కొన్నారు.వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెం.34ను తక్షణమే అమలు చేయాలని కోరారు.వికలాంగుల సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిగణించి పెన్షన్ పెంపుతో పాటు ఉపాధి, విద్య, వైద్యం రంగాల్లో సమగ్ర చర్యలు చేపట్టాలని నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జారుకొని రాజు, జిల్లా ఉపాధ్యక్షులు కె. యాదయ్య, మనీలా రవీందర్, మహేశ్, దశరథ్, జంగమ్మ, బోడ శ్రీనివాస్, శేఖర్ రెడ్డి, సుగుణ, మంజుల తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సర్పంచులతో విస్తృత స్థాయి సమీక్ష సమావేశం

**• గ్రామీణాభివృద్ధి కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యం**

**• టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి**



**తొలి అక్షరం/కొడకండ్ల ఫిబ్రవరి 25:** పాలకుర్తి మండల కేంద్రంలో కొడకండ్ల మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సర్పంచులతో విస్తృత స్థాయి సమీక్ష సమావేశాన్ని టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి గారు నిర్వహించారు.ఈ సమావేశంలో గ్రామ స్థాయి సమస్యలు, ప్రభుత్వ పథకాల అమలు, పార్టీ బలోపేతం, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై వ్యూహరచన వంటి కీలక అంశాలపై చర్చ జరిగింది. సమావేశంలో పాల్గొన్న సర్పంచులు తమ తమ గ్రామాల్లో ఎదురవుతున్న సమస్యలను వివరించారు. ముఖ్యంగా తాగునీటి కొరత, డ్రైనేజీ సమస్యలు, సీసీ రోడ్లు, విద్యుత్ సరఫరా అంతరాయం, పింఛన్లు మరియు ఇతర సంక్షేమ పథకాల అమలులో ఉన్న లోపాలపై ఆందోళనలు వ్యక్తం చేశారు. ఈ సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ఝాన్సి రాజేందర్ రెడ్డి గారు హామీ ఇచ్చారు.గ్రామీణాభివృద్ధి కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని, గ్రామ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ప్రతి సర్పంచ్ తమ గ్రామంలో ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రభుత్వ పథకాల లబ్ధి నిజమైన అర్హులకు చేరేలా పర్యవేక్షణ చేయాలని సూచించారు..అదేవిధంగా, రాబోయే రాజకీయ పరిణామాలను దృష్టిలో ఉంచుకుని గ్రామ కమిటీలను చురుకుగా నిర్వహించాలని, యువత మరియు మహిళల భాగస్వామ్యాన్ని పెంచాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రజాస్వామ్య విలువలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, గ్రామ స్థాయిలో ఐక్యతతో పనిచేయాలని వారు పేర్కొన్నారు.సమావేశం చివర్లో పార్టీ శ్రేణులు ఐక్యంగా పనిచేసి పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని తీర్మానించారు. నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు పెద్దఎత్తున పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షులు సురేష్ నాయక్, యువజన నాయకులు రాజేష్ నాయక్, వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

